


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 87 | ఆదివారం 27 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 87 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 27 SUNDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00



# మత్స్యకారుల జీవితాలు బాగుచేస్తాం

### నేరుగా ఇబ్బందులు తెలుసుకుందామనే మీవద్దకొచ్చా

### ఫిషింగ్ హార్బర్ పూర్తి, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇతర సదుపాయాల కల్పన

### బుడగట్లపాలెం మత్స్యాకారులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు నాయుడు

**ఎచ్చెర్ల:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో మత్స్యకారులతో ముఖాముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మీ దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ.... గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే వేటకు సులభతరం అవ్వడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యాకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవలో పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థిక సాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ఇతర వసతులు కల్పిస్తాం : సీఎం**

అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు... కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. అర్ధరాత్రి పూట వేటకు వెళ్తామని, తిరిగి సురక్షితంగా వస్తామో, రామో కూడా తెలియని పరిస్థితి అని మత్స్యకారులు వివరించారు. పట్టుకున్న చేపలు తీసుకొచ్చుకునేందుకు అవసరమైన సామాగ్రి, బాక్సులు కూడా లేవని, చిన్న పడవ కావడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తే తమతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు కూడా ఉపాధి పొందుతారని మత్స్యకారులు వివరించారు. బోట్లు అద్దెకు తీసుకున్న వారికే చేపలు విక్రయించడం వల్ల పడ్డ కష్టానికి ఫలితం దక్కడం లేదని అన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే మార్కెట్ ఏర్పాటవుతుందని అన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... ఫిషింగ్ హార్బర్ పూర్తి చేసి, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతందని ప్రశ్నించగా... ఇప్పుడు వచ్చేదానికంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. ఒక ముఖ్యమంత్రి తమ గ్రామానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని మత్స్యకారులు సీఎంతో అన్నారు.

**ఆప్యాయంగా పలకరింపు**

అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. చేపలు ఎండబెట్టే విధానం, రోజువారీ ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం... చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్



బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు.

# ఇది రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను గౌరవించుకునే సభ: మంత్రి నాదెండ్ల



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే నెల 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇదే కార్యక్రమంలో రాజధాని నిర్మాణం కోసం తమ భూములను త్యాగం చేసిన రైతులను ప్రధాని చేతుల మీదుగా సత్కరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇది రాజధాని నిర్మాణానికి భూములను త్యాగం చేసిన రైతులను గౌరవించుకునే సభ అని స్పష్టం చేశారు.ఈ సభలో భాగంగా రాజధాని కోసం భూములిచ్చిన రైతుల్లో ముగ్గురిని వేదికపైకి ఆహ్వానించి ప్రధాని చేతుల మీదుగా గౌరవించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు చేసిన త్యాగాలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన ఒక షార్ట్ ఫిలింను కూడా సభలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు సీఆర్డీఏ అధికారులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.ప్రధాని పర్యటన నేపథ్యంలో అమరావతిలో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం సాయంత్రం అధికారులతో కలిసి సభాస్థలి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు రెండు గంటల పాటు వివిధ ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి... ప్రధాని సభకు అవసరమైన ఏర్పాట్లు, రోడ్ల అనుసంధానం, పార్కింగ్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సభకు 5-6 జిల్లాల నుంచి సుమారు ఆరు లక్షల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంత్రి వివరించారు.సభా ప్రాంగణానికి ప్రజలు సులభంగా చేరుకునేందుకు వీలుగా మొత్తం 8 మార్గాలను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం 11 ప్రాంతాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. సభా నిర్వహణ రోజున ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తిగా వినియోగించు కుంటామని, అవసరమైతే వెస్ట్రన్ బైపాస్ రోడ్డును కూడా ఉపయోగించే యోచనలో ఉన్నామని అన్నారు. ఎల్లుండి (సోమవారం) ఎస్పీజీ సిబ్బంది వచ్చి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన తర్వాత, అవసరమైన మరిన్ని మార్పులు చేర్పులపై పునఃపరిశీలన చేస్తామని తెలిపారు.

# పహల్గామ్ ఉగ్రదాడి... పాకిస్థాన్ ప్రధానమంత్రి వ్యాఖ్యలకు ఒమర్ అబ్దుల్లా కౌంటర్

న్యూఢిల్లీ : పహల్గామ్‌లో పర్యాటకులపై ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తునకు సిద్ధంగా ఉన్నామంటూ పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రకటనపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ఆయన తప్పుబడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ దాడి జరిగినప్పుడు పాకిస్థాన్ కనీసం దానిని గుర్తించలేదని, పైగా ఘటన వెనుక భారత్ హస్తం ఉందంటూ నిందలు వేసిందని ఒమర్ అబ్దుల్లా గుర్తుచేశారు. “పహల్గామ్‌లో జరిగిన ఆ పాశవిక ఘటనను వారు మొదట గుర్తించనైనా లేదు. ఘటన వెనుక భారత్ ఉందని ఆరోపించారు. మనపై నిందలు వేయడంలో ముందుండే వారికి మేమేమి చెప్పగలం? వారి ప్రకటనలకు మేం పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం లేదు. ఆ దురదృష్టకర ఘటన జరిగి ఉండాల్సింది కాదు” అని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు.అంతకుముందు, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో జరిగిన ఓ సైనిక అకాడమీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్ పహల్గామ్ దాడి అంశాన్ని ప్రస్తావించారు. “పహల్గామ్‌లో ఇటీవల జరిగిన విషాదకర ఘటన కారణంగా మా దేశం మరోసారి నిందలు ఎదుర్కొంటోంది. ఈ ఘటనపై నిష్పాక్షికమైన, పారదర్శకమైన, విశ్వసనీయమైన దర్యాప్తులో పాలుపంచుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా తొలి ప్రాధాన్యత” అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని




తాము కూడా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటనపైనే ఒమర్ అబ్దుల్లా పైవిధంగా విమర్శలు చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్: ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి: వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను జగన్ సర్కార్ అనుమతించలేదని ఆరోపించారు.ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లకు పరిమితం కాలేదని, రూ.10 వేల కోట్లకు పైనే అని అన్నారు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కొంపముంచిందని, 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టిందని గుర్తు చేశారు. ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయన్నారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదని తెలిపారు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు... మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు... ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయని, కానీ లక్షల క్రేట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయినట్లు లెక్క చూపించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ రెడ్డి



పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టుమెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టిలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారని ఆరోపించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి చెందిన మెక్ డోవెల్ డిస్టిలరీ మూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టిలరీలను అడ్డంగా మూసేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులుబాటును కూడా తొక్కేశారని, తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారని... జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. ఐఎస్ఐ గుర్తింపు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్.జీ.ఎస్ లేబరేటరీ జగన్ ప్రభుత్వం విక్రయించిన సొంత మద్యం బ్రాండ్లపై సంచలన విషయాలను బయటపెట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోఫులరిక్ యాసిడ్, డైఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చిందన్నారు. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతారని స్పష్టంగా నివేదికలు ఉన్నాయని తెలిపారు. ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది మంచాన పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాలను తీసేయడం దుర్మార్గమన్నారు.కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుందని, డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. బ్రాండ్ ను బట్టి క్రేట్(48 బాటిల్స్) కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారని, అనఫిషియల్ సేల్ తో ఒక్కో క్రేట్ కు రూ.10 వేల వరకు ఆర్జించారని తెలిపారు. నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది.. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలని ఆయన కోరారు. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని, వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలని ప్రశ్నించారు. క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్ రెడ్డి రైట్లు, లెఫ్టులు ఎవరైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్ చేశారు. మధ్యలో లక్షల క్రేట్ల మద్యం సేల్ ఎందుకు తగ్గిపోయిందో సమాధానం చెబుతారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి కల్తీ మద్యం పోసి ప్రాణాలు తీయడం క్షమించరాని నేరం అన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎడిటోరియల్

## మదనపల్లిలో ఇస్కఫ్ సభలు

ఇస్కఫ్%-% ఓ అద్భుతమైన చరిత్ర. వలస పాలన విముక్తి ఉద్యమాలకు స్ఫూర్తిగా భాసిల్లిన సోవియట్ యూనియన్ పైన హిట్లర్ దాడి మన జాతీయ నాయకులను, కమ్యూనిస్టు నేతలను కలవరపరిచింది. సోవియట్ ప్రజలకు సంఘీభావంగా 1941, జూన్ 22న కలకత్తా కేంద్రంగా ఏర్పడిన ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇస్కస్, ఆ తర్వాత ఇస్కఫ్గా రూపాంతరం చెందింది. ఇస్కఫ్ ఉజ్వల చరిత్ర తడిమి చూస్తే నీటి గలగలల సంగీతమేదో వినిపిస్తోంది. కరిగిపోయిన 84 సంవత్సరాల శాంతి, స్నేహ, సంస్కృతీ సంబంధాల పయనం గుర్తుకు వస్తుంది. 'ఫ్రెండ్స్ అఫ్ సోవియట్ యూనియన్'కు విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ ప్యాట్రన్గా ఉన్నారు. స్వామి వివేకానందా సోదరుడు భూపేంద్రనాథ్ దత్త అధ్యక్షుడు. ఈయన మామూలు మనిషి కాదు. 1921లోనే కొమింటర్న్లో చేరేందుకు మాస్కో వెళ్లి భారతదేశ పరిస్థితులపై ఒక పరిశోధన పత్రాన్ని లెనిన్కు సమర్పించిన విప్లవకారుడు. ప్రముఖ కమ్యూనిస్టు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, ఎస్.కె. ఆచార్య కార్యదర్శులుగా ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ ఆరంభమైంది. పండిట్ జవహర్లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ లాంటి పలువురు జాతీయ నాయకులు శుభాకాంక్షలు పంపి సంస్థ పురోగతిని ఆకాంక్షించారు. స్థాపన జరిగిన నెల తర్వాత కలకత్తా టౌన్ హాలులో ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే (శాస్త్రవేత్త) అధ్యక్షతన తొలిసభ పెద్ద ఎత్తున జరిగింది. ఉత్తరాలు, ఫోటో ప్రదర్శనలు, సినిమాల ద్వారా సోవియట్ సంస్కృతిని భారత ప్రజలకు తెలియజేసే ప్రయత్నాలు విస్తృతంగా జరిగాయి.1944లో జరిగిన ఒక సమావేశంలో విజయలక్ష్మి పండిట్ అధ్యక్షోపన్యాసం ఇవ్వగా, కవికోకిల సరోజినీ నాయుడు, భారత అణు కార్యకలాపాల పితామహుడు హోమీ జహంగీర్ భాభా, గణితం, గణాంకాలు, భాషా శాస్త్రం, చరిత్ర, జన్యు శాస్త్రాల్లో నిష్ణాతుడు అయిన శాస్త్రవేత్త దామోదర్ ధర్మానంద కోశాంబి (డి.డి. కోశాంబి) లాంటి పలువురు ప్రముఖులు హాజరు అయ్యారు. 1947 ఏప్రిల్ 2న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన ఏషియన్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ విజయవంతమయ్యేందుకు ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ ఎంతో కృషి చేసింది. ముంబైకి చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ ఏ.వి. బాలిగా 1952 మార్చి 14న ఇస్కస్ అంటే ఇండో సోవియట్ కల్చరల్ సొసైటీ స్థాపించారు. ముంబైలోని సుందర్భాయ్ హాలులో మొదటి నేషనల్ కౌన్సిల్, సమావేశం, భారత%-% సోవియట్ సంయుక్త సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. డాక్టర్ ఏ.వి. బాలిగా సంస్థాపక అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. ఆంధ్రప్రదేశ్లో ఇస్కస్ సభ విజయవాడలో 1954, జూన్ 11న జరిగింది. మద్రాస్ అసెంబ్లీలో నెల్లూరు ఎమ్మెల్యే ఖండవల్లి కృష్ణారావు ఈ సభకు అధ్యక్షత వహించారు. ఇస్కస్ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ ఏ.వి. బాలిగా సభను ప్రారంభించారు. సోవియట్ సంస్కృతీ మండలి ప్రతినిధి స్తెపాన్ శుమ్డుకో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'అతడు%-%ఆమె' నవల రచయిత ఉప్పల లక్ష్మణరావు ఇస్కస్ తొలి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.తర్వాత మన రాష్ట్రంలో పద్మావతి శాస్త్రి, గూడవల్లి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీకృష్ణ, కె. సుబ్బరాజు తదితరులు సంస్థ అభివృద్ధి కోసం కృషి చేశారు. సోవియట్ యూనియన్లో కమ్యూనిస్ట్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఇస్కస్, 1993లో భారత సాంస్కృతిక స్నేహ సహకార సంఘం (ఇస్కఫ్)గా మార్పు చేసుకుని అన్ని దేశాలతో స్నేహ, సాంస్కృతిక సంబంధాలకు, ప్రపంచ శాంతికి, క్షీణ సంస్కృతికి వ్యతిరేకంగా విస్తృత కృషి చేస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఇస్కఫ్ అధ్యక్షునిగా టి.ఎస్. సుకుమారన్, ప్రధాన కార్యదర్శిగా కాగితాల రాజశేఖర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్. నరసింహులు వ్యవహరిస్తున్నారు. అఖిల భారత స్థాయిలో ఒడిశాకు చెందిన బిజయ్కుమార్ పదిహారి ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, భానుదేవ్ దత్త ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి నడుచుకునే వ్యక్తి మన ముఖ్యమంత్రి :అనగాని



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 26: మత్స్యకారుల సంక్షేమ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శనివారం రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం కొత్తపాలెం ఫిష్ లాండింగ్ సెంటర్ వద్ద మత్స్యకారుల వేట నిషేధ భృతి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులు ప్రాణాల సైతం లెక్కచేయకుండా కష్టపడి జీవిస్తూ ఉంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు మత్స్యకారుల వేట నిషేధ వృత్తిని రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. మత్స్యకారులకు అవసరమైన వలలు, బోట్లు, మోటార్ సైకిళ్ల వాహనాలను సబ్సిడీ క్రింద మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. సముద్రంలో చేపలు పొదుగు కాలంలో మత్స్యకారులకు పని లేని కారణంగా వారి జీవనోపాధి దెబ్బతి నకుండా నిషేధ కాలంలో ఏప్రిల్ 15 నుండి జూన్ 16వ తేదీ వరకు 61 రోజుల పాటు వేట నిషేధ కాలంగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. సముద్రంలో వేటకు వెళ్లకుండా మత్స్యకారులకు 61 రోజులకు కలిపి 20 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలియ జేశారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. నిజాంపట్నం దుండి ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతినెల పెన్షన్లు 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికెళ్లి ఉద్యోగులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగు తుందని ఆయన అన్నారు. కొత్తపాలెం గ్రామంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం తీసు కుంటామన్నారు. కొత్తపాలెం గ్రామంలో జెట్టిను అభివృద్ధి చేయ డానికి చర్యలు తీసుకు ంటామని ఆయన అన్నారు. కొత్తపాలెం గ్రామంలో మత్స్యకా రులకు వైద్యసహాయం అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి త్వరలో చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో మంద బయలు పోరంబోకు భూముల్లో గృహాలు నిర్మించుకున్న వారికి త్వరలో నివేశ స్థల పట్టాలు పంపిణీ చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ మత్స్యకారులు వేట నిషేధ కాలం భృతిని సద్వినియోగం చేసు కోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మత్స్యకార వేట నిషేధకాల భృతిని శ్రీకాకుళంజిల్లా ఎచ్చెర్ల నుండి ప్రారంభిస్తు న్నారని ఆయన చెప్పారు. సముద్రంలో మత్స్యకారుల వేట నిషేధ కాలంరెండు నెలలు ప్రభుత్వం ప్రకటించిందని ఆయన చెప్పారు. సముద్రంలో చేపలు గుడ్లు పొదుగు కాలంగా ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా మత్స్యకారులు ఎవరు కూడా సముద్రంలో వేటకు వెళ్లకూడదని ఆయన చెప్పారు. ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు రెండు నెలల కాలానికి 20వేల రూపాయలు వంతున ఇస్తుందని ఆయన చెప్పారు. నిజం పట్నంలో ఫిషింగ్ హార్బర్ ను అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఆయన



అన్నారు. నిజాంపట్నం మడ అడవుల ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా తయారు చేయడానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో 300 ఎకరాల మంద బయలుఫోరంబోకు భూములు ఉన్నా యనివాటిని పరి శీలించడానికి బృందాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కొత్తపాలెం గ్రామంలో వ్యాన్ పిక్ ల్యాండ్ లేని భూము లను 22( ఏ) నుండి తొలగించడానికి తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాకు చెందిన 12వేల671 మంది మత్స్యకారులకు 25 కోట్ల 34 లక్షల 20వేల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారుల కు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,జిల్లాపౌర సరఫరాలశాఖ అధికారి విలియమ్స్, జిల్లాగ్రామీణ అభి వృద్ధిశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొ న్నారు.



# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీస్ అధికారులు

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్**

**-చెడునడత కలిగిన వ్యక్తుల పై నిఘా ఉంచాం**

**-అవాంఛనీయ ఘటనలలో పాల్గొనే అవకాశం ఉంటే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి**






రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 26: చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వేకువ జాము నుండి ఉదయం 8 గంటల వరకు చీరాల, రేపల్లె సబ్ డివిజన్ లలో కార్డెన్ అండ్ సెర్చ్ లు జరిగాయి. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చీరాల డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్, ఇంకొల్లు, అద్దంకి సర్కిల్ సిఐలు, చీరాల 1 టౌన్, 2 టౌన్, ఈపూరుపాలెం, వేటపాలెం, ఇంకొల్లు, మేదరమెట్ల ఎస్సైలు సబ్ డివిజన్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 33 అనుమానిత ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసారా తయారీకి భూమి లోపల గుంతలు తీసి డ్రమ్ములలో నిల్వ ఉంచిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో నిర్వహించిన కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్ లో వేమూరు, చుండూరు, రేపల్లె టౌన్, రూరల్ సిఐలు, భట్టిప్రోలు, చుండూరు, నిజాంపట్నం, చోడాయపాలెం ఎస్ఐ లు సబ్ డివిజన్ పరిధిలోని 72 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని అనుమానిత 32 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పై రెండు ప్రదేశాలలో జరిగిన కార్డెన్ అండ్ సెర్చ్ లో ఇద్దరు డిఎస్పీ లు, 9 మంది సిఐలు, 11 మంది ఎస్ఐ లు, 222 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని అనుమానిత 72 వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో 65 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలు ఉన్నాయన్నారు. నాటుసారా తయారీకి డ్రమ్ములలో భూమి లోపల నిల్వ ఉంచిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా జిల్లాలో చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో, నేరస్తు, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, నేరాలలో ఉపయోగించిన వాహనాలను, దొంగిలించబడిన వాహనాలను గుర్తించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ లు నిర్వహించడం జరిగిందన్నారు. చెడునడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, నాటు సారా తయారీ చేసినా, కలిగి ఉన్న గంజాయి ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన దారులు ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాన్ని అనుమానిత వాహనాలుగా పరిగణించి వాటిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటు సారా తయారి విక్రయాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన యడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ (లేదా) డయల్ 112/100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.





రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# గన్నవరాన్ని సుందరవనం గా తీర్చిదిద్దేందుకు కృషి : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 26: గన్నవరాన్ని అందమైన సుందరవనం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం రాత్రి గన్నవరంలో గ్రామ సభ నిర్వహించిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. పాత గన్నవరంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు వివిధ శాఖల అధికారులు, గన్నవరం ప్రజలు వివిధ పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సామాజిక, వ్యక్తిగత సమస్యలను పెద్ద ఎత్తున ఆయన దృష్టికి స్థానికులు తీసుకురాగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ నిర్దిష్ట గడువులోగా ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలకు నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు. అనంతరం పార్టీ పటిష్టతపై నాయకులతో సమాలోచనలు జరిపారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహనకు వచ్చారు. అనంతరం నిద్రకు ఉపక్రమించిన వెంకట్రావు ఉదయం ఆరు గంటలకే నిద్ర లేచి తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు జాస్తి శ్రీధర్ అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని యార్లగడ్డకు బహుకరించారు.అల్పాహారం ముగించుకొన్న అనంతరం పెద్దసంఖ్యలో వచ్చిన స్థానికులు పలు సమస్యలను ఆయన వద్ద లేవనెత్తగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న అయన అక్కడి నుండి పాటిదిబ్బల వద్దకు చేరుకొని జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జెసిబి తో ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ తులిమిలి ఝూన్సీ ఎమ్మెల్యేని కోరగా కమ్యూనిటీ హాలును పరిశీలించిన యార్లగడ్డ కమ్యూనిటీ హాల్ కొత్తగా నిర్మించడానికి ఇక్కడకు సమీపంలోని కేసరిపల్లి గ్రామ పరిధిలో గల రియల్ వెంచర్లలో కామన్ సైట్ ని కేటాయించా లని,కమిటీ హాల్ నిర్మాణానికి గన్నవరం పంచాయతీ నుంచి రూ.15 లక్షలు,మండల పరిషత్ నుంచి రూ. 20లక్షలు, కేసరపల్లి పంచాయతీ నుంచి రూ. 10 లక్షలు చొప్పున నిధులు కేటాయించాలని, ఇంకా అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాలు తొలగించి ఈ ప్రదేశంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం





గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకున్న ఆయన వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ సి ఎస్ ఆర్ నిధుల నుంచి అందించిన ఏసీలు, ఫ్రిడ్జ్ లు, రోగుల బెడ్లు, కంప్యూటర్ మానిటర్లను వెంకట్రావు చేతుల మీదుగా వైద్యశాల సూపరింటిండెంట్ కి అందజేశారు. అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిరిపల్లి రోడ్ లో మాంసం కోట్ల వరకు పాదయాత్ర చేసిన ఆయన రెండు రోజుల క్రితం చేపట్టిన రహదారి ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ఆక్రమణ తొలగించడంతో రోడ్డు విశాలవంతంగా మారిందన్నారు. ఈ రహదారిలో వంకరటింకరగా ఉన్న డివైడర్ ను తొలగించి రహదారిని పునర్ నిర్మించిన అనంతరం డివైడర్ను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ రహదారిలో వివిధ ప్రాంతాల్లో ఉన్న మహనీయుల విగ్రహాలన్నిటినీ డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసి ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విమానాశ్రయం పక్కనే ఉన్న గన్నవరం గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో రోగులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వైద్య పరీక్షలు అవసరమైన అన్ని పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నుంచి తన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవడం తోపాటు స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు వీలు కలిగిందని ఈ సందర్భంగా యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్,ఎంపీటీసీ పడమట రంగారావు, ఉప సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి నాయకులు జాస్తి ఫణిశేఖర్, బడుగు ఝూన్సీ, నూతక్కి సునీల్, విజయ్,పరుచూరి నరేష్, రామినీడు బసవపూర్ణయ్య, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణకుమారి, స్థానికులు మండవ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### మత్స్యకార సేవలో కార్యక్రమం ద్వారా జిల్లాలో 24,769 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు ఒక్కొక్కరికీ 20 వేల రూపాయల వంతున 49.54 కోట్లు..

# సముద్ర వేట నిషేదకాల భృతిని నేరుగా వారి ఖాతాలకే జమ

### ఇన్చార్జి జిల్లా కలెక్టర్ రాహుల్ మీనా




కాకినాడ(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 26: శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి జూన్ 14 వరకూ రెండు నెలల సముద్ర వేట నిషేధకాలానికి మత్సకారులకు రాష్ట ప్రభుత్వం 20 వేల రూపాయల చొప్పున అందిస్తున్న జీవన భృతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్విహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరై 24,769 మంది లబ్దిదారులకు 49,43,80,000 రూపాయల మొత్తాన్ని పంపిణీ చేస్తూ మెగాచెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఇన్జాజ్జి కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ బంగాళాఖాతంలో వివిధ రకాల చేపల జాతులు ఏప్రియల్ నుండి జూన్ వరకు గల కాలంలో గుడ్లు, పిల్లలను పెట్టి సంతతివృద్ధి చేసుకునే బ్రీడింగ్ కాలమని, అందుకే ఏటా ఏప్రియల్-15 నుండి జూన్-14 వరకూ రెండు నెలల పాటు ప్రభుత్వం సముద్ర చేపల వేట నిషేదాన్ని అమలు చేస్తోందన్నారు. వేట నిషేధాన్ని సక్రమంగా అమలు చేయడం ద్వారా సముద్ర మత్స్య సంపద పెంపొంది మత్స్యకారులకు మిలిగిన సంవత్సరమంతా మంచి జీవనోపాధి లభిస్తుం దన్నారు. సముద్ర వేట నిషేధ రెండు నెలల కాలంలో జీవనో పాధి కోల్పోతున్న మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేల రూపాయల నుండి 20 వేలకు పెంచి అందిస్తోందని, ఈ మొత్తాలు నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ అవుతాయని ఆయన తెలిపారు. మత్స్య సంపద వృద్ధి, తద్వారా మెరుగైన జీవనోపాధులను కల్పించే సముద్ర చేపల వేట నిషేధాన్ని మత్స్యకారులు తప్పని సరిగా పాటించాలని కోరారు.కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాష్టం ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఇచ్చిన మాటప్రకారం మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సమద్రవేట నిషేద కాలానికి ఇచ్చే జీవనభృతిని 10 వేలు నుండి 20 వేల రూపాయలకు పెంచి అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి మత్స్యకారులందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. రాష్టంలో 1,29,185 మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార సేవలో పథకం ద్వారా 258 కోట్లు మొత్తాన్ని పంపిణీ చేస్తోందని, ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో 24,769 మంది లబ్దిదారులకు 49.44 కోట్లు అందిస్తోందన్నారు. విద్యుత్ యూనిట్ల వినియోగం, నాలుగు చక్రాల వాహనం ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల జిల్లాలో 991 మందికి ఈ సహాయం అందలేదని, వీరిలో అర్హత ఉన్నవారికి కూడా సహాయం అందించేందుకు కృషిచేస్తామన్నారు. సముద్ర వేట మత్స్యకారులతో పాటు, ఇన్ లాండ్ మత్స్యకారుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం పెద్దపీట పేస్తోందని, మత్స్యకారులకు దక్కకుండా చేపల చెరువులు వేలం వేసేందుకు గత ప్రభుత్వం జారీ చేసిన 217 జీవోను రద్దు చేసిందని తెలిపారు. మత్స్యకారులకు ఏమి కావాలో తెలుసుకుని అవి అందిస్తోందని, కష్టకాలంలో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మత్స్యకారుల విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రతలు పట్టించు కుంటున్న కూటమి ప్రభుత్వానికి మత్స్యకారులు వెన్నంటి ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు బలసాడి రంగారావు, మత్స్యకార సంఘాల నేతలు మాట్లాడుతూ జీవనభృతిని రేషన్ కార్డు ఆధరంగా పరిగణించడం వల్ల్ కార్డులు లేని అర్హులకు అందడం లేదని, ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకుని మంజూరు చేయాలని కోరారు. సబ్సిడీపై ఇచ్చే డీజిల్ పరిమాణాన్ని 2 వేల లీటర్లకు పెంచాలని, తక్కవ ధరలో బయోడీజిల్ సరఫరా చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో అతిధులు, సభికులు శ్రీకాకుళం జిల్లాలో రాష్ట ముఖ్యమంత్రి మత్స్యకార సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించి చేసిన ప్రసంగాన్ని లైవ్ ప్రసారం ద్వారా తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి వి.కృష్ణారావు, క్షేత్రాధికారులు, మత్స్యకార సొసైటీల నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయానికి భారీ విరాళం...

### చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి రూ" 27లక్షల విరాళం...

### అభినందించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ,గ్రామస్థులు.





నందిగామ(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 26: నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి రియల్ ఎస్టేట్ వ్యాపార వేత చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి రూ : 27 లక్షల భారీ విరాళాన్ని చెక్ ద్వారా గ్రామ ప్రజలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హనుమంతుని జీవితమే మానవాళికి ఆదర్శమని.. హనుమంతుని దేవాలయం నిర్మాణమవుతున్న మందిరమే స్వాభిమాన సంకేతమని సర్వోత్తం రెడ్డి పేర్కొన్నారు. దేవలయానికి నిధి సమర్పణలో భాగంగా చేగూర్ గ్రామ ప్రజలకు స్వయంగా చెక్ అందజేయడం జరిగిందని వివరించారు. హనుమాన్ దేవాలయ నిర్మాణానికి సమర్పణ చేసే అదృష్టం నాకు రావడం పూర్వజన్మ సుకృతమేనని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో అంజం గౌడ్ , రాజు గౌడ్ , మంకల శ్రీశైలం , ఆవుల శివ , పబ్బే నరేందర్, ఎల్లికట్టె కృష్ణయ్య , నిరంజన్ గౌడ్ , భాస్కర్ గౌడ్ , అన్నారం నర్సింహా, పబ్బే రవితేజ , వెంకట్ చారి , నరేష్ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో తనిఖీలు




సామర్లకోట (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 26: సామర్లకోట పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సాధారణ తనికీల్లో భాగంగా సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ కృష్ణ భగవాన్ సామర్లకోటలో శనివారం తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులు, లాడ్జిలు, బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ పరిధిలో పార్సిల్ సర్వీస్, కొరియర్ సర్వీస్ ఇతర రద్దీగా ఉండే ప్రాంతాల్లో తనిఖీలను నిర్వహించారు.

# పర్యాటకులపై ఉగ్ర దాడి హేయమైన చర్య : డాక్టర్.మానికి రెడ్డి



కాకినాడ రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 26: జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను హతమార్చడం హేయ మైన చర్య అని ప్రముఖ సమాజిక వేత్త, డాక్టర్.మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణ అన్నారు.ఉగ్రవాద చర్యలపై దేశ వ్యాప్తంగా నిరసన పెల్లుబికిందని దీనికి ప్రతిచర్యగా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం అణచివేసేందు చర్యలకు ఉపక్రమించాలని అన్నారు.మ రణించిన పర్యాటకుల స్మృతికి చిహ్నంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన సూచించారు.ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కన్నీటి నివాళులు అర్పిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అడవి సమీపాన సేద తీరుతుండగా.. మట్టిలో కనిపించిన నల్లటి ఆకారం.. తవ్వి చూడగా



అమరావతి: బూర్గంపాడు మండలం మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద బయటపడ్డ ఆంజనేయ స్వామి రాతి విగ్రహం బయటపడింది. ఆ విగ్రహన్ని బయటికి తీసి పూజలు చేశారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తులు. అయితే అర అడుగు లోతులో విగ్రహం బయటపడడం పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానికులు, అటవీశాఖ సిబ్బంది. విగ్రహం ఏర్పాటు పేరిట అడవిని ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ అటవీ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో భూమిలో నుంచి హనుమాన్ విగ్రహం బయటపడిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరుకు చెందిన భక్తుల బృందం భద్రాచలం వెళ్తున్న క్రమంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లగా.. అక్కడ భూమిలో హనుమాన్ రాతి విగ్రహం కనిపించడంతో బయటకు తీసి పూజలు నిర్వహించారు భక్త బృందం.మణుగూరు - భద్రాచలం కూడలి వద్ద ఈ విగ్రహం బయటపడడం పలు సందేహాలకు తావిస్తోంది. అర అడుగు లోతులో విగ్రహం ఉండడం, స్థానికులు ఎవరికీ ఇప్పటి వరకు ఆ విగ్రహం కనపడకపోవడం పట్ల స్థానికులతో పాటు అటవీశాఖ సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అటవీ భూమిని కబ్జా చేసే ప్రయత్నాల్లో భాగంగానే విగ్రహం పేరుతో డ్రామాలాడుతున్నారంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. విగ్రహం ఏర్పాటు పేరుతో అడవిని విధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అటవీశాఖ అధికారులు.

## సావర్కర్ కాదు.. మహాత్మా గాంధీ కూడా..!



న్యూఢిల్లీ : స్వాతంత్య్ర సమరయోధుడు వీడీ సావర్కర్?పై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. స్వాతంత్య్ర సమరయోధుల పట్ల ఇలాగే ప్రవర్తిస్తారా? అని మండిపడింది. స్వాతంత్య్ర సమరయోధుల గురించి బాధ్యతారహిత ప్రకటనలు చేయొద్దని మందలించింది.ఇక, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసులో ఆయనపై క్రిమినల్ చర్యలను సుప్రీంకోర్టు నిలిపివేసింది. దీంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లైంది.కాగా, వీర్ సావర్కర్‌పై గతేడాది రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై లక్నోలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసులో రాహుల్ గాంధీ కోర్టు సమన్లు పంపింది. ఈ సమన్లను రద్దు చేయాలని రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు.అయితే ఏప్రిల్ 4న రాహుల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్?పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుపట్టింది.2022 నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో జరిగిన భారత్ జోడో యాత్రలో స్వాతంత్య్ర సమరయోధుడైన సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. సావర్కర్ బ్రిటిషర్స్ సేవకుడు, వారి పెన్షనర్ అంటూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సావర్కర్‌ను ఆయన ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే న్యాయవాది లక్నోలో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఈ కామెంట్స్?పై జస్టిస్ దత్తా అభ్యంతరం వ్యక్తం చేశారు.

మహాత్మా గాంధీని కూడా బ్రిటీష్ సేవకుడు అంటారా?

వైస్రాయ్‌కు మహాత్మా గాంధీ రాసిన లేఖల్లో కూడా 'యువర్ ఫేత్?ఫుల్ సర్వెంట్' అనే పదాన్ని ఉపయోగించారని, అలాగని.. మహాత్మా గాంధీని బ్రిటిష్ సేవకుడు అని పిలవవచ్చా? అని సుప్రీంకోర్టు నిలదీసింది. 'ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో సావర్కర్‌ను ప్రశంసిస్తూ లేఖ రాసిన విషయం మీ క్లైంట్?కు తెలుసా?' అని రాహుల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని జస్టిస్ దత్తా ప్రశ్నించారు.'సావర్కర్?ఏమైనా రాజకీయ నాయుకుడా? మహారాష్ట్రకు వెళ్లి ఒక ప్రకటన చేస్తారా? అక్కడ ఆయన్ను పూజిస్తారు. ఇంకోసారి ఇలా చేయొద్దు' అని జస్టిస్ దత్తా.. రాహుల్‌ను మందలించారు. స్వతంత్ర్యాన్ని తీసుకొచ్చిన వారి పట్ల ఇలాంటి వ్యాఖ్యలను తాము అనుమతించబోమని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. భవిష్యత్?లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దన్న షరతుపై ఇప్పుడు స్టే విధిస్తున్నట్లు సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

## వేర్పాటువాదుల అడ్డాలో పహల్గామ్ మృతులకు నివాళులు.. జామియా మసీదులో చారిత్రాత్మక ఘటన..



న్యూఢిల్లీ : అందమైన కశ్మీరంలో ఉగ్రమూకల పిరికిపంద చర్యకు యావత్ దేశం ఉలిక్కిపడింది. అమాయకుల ప్రాణాలే టార్గెట్‌గా రెచ్చిపోయిన ముష్కరులు అత్యంత హేయంగా దుశ్చర్యకు దిగారు. పహల్‌గామ్ ఉగ్ర దాడిలో మొత్తం 28 మంది మరణించారు.. చాలా మంది తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. వెతికి మరీ, గుర్తు పట్టి మరీ కాల్పులు జరిపిన హేయమైన చర్య.. దేశంతోపాటు.. ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. జమ్ముకశ్మీర్ కనీవినీ ఎరుగని వికృతమైన ఉగ్రవాద దాడిపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చనిపోయిన వారికి నివాళులర్పించడడంతోపాటు.. రోడ్లపైకి వచ్చి.. పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రతిచర్య తీసుకోవాల్సిందే అంటూ ముక్తకంఠంతో కోరుతున్నారు.పహల్గామ్ దుర్ఘటనపై జమ్మూకశ్మీర్ లో ముస్లింలు సైతం ఆవేదన వ్యక్తంచేస్తున్నారు%జొ% ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గొంతెత్తుతున్నారు. చనిపోయిన వారికి నివాళు లర్పించడంతోపాటు.. తమకు అపఖ్యాతి మూటగట్టిన ఉగ్రమూకలపై చర్యలు తీసుకోవాల్సిందేనని.. రోడ్లపైకి వచ్చి డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో.. ఓ అరుదైన ఘటన చోటుచేసుకుంది..

శ్రీనగర్ లో శుక్రవారం చారిత్రాత్మక జామియా మసీదు వద్ద జరిగిన జుమ్మా సామూహిక ప్రార్థనల సందర్భంగా, పహల్గామ్ ఉగ్రవాద దాడి మృతుల జ్ఞాపకార్థంగా ముస్లింలు ఒక నిమిషం మౌనం పాటించారు.జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం చెలరేగినప్పటి నుంచి ఈ జామియా మసీదు వేర్పాటువాదుల కేంద్రంగా ఉంది.. అలాంటి మసీదులో మృతులకు నివాళులర్పిస్తూ.. మౌనం పాటించడం గమనార్హం. హురియత్ కాన్ఫరెన్స్ నాయకుడు, ముస్లిం మతనాయకుడు మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్ నాలుగు వారాల తర్వాత జామియా మసీదును సందర్శించి శుక్రవారం ప్రసంగం ఇవ్వడానికి అనుమతించబడ్డారు. ఆయన బాధితమృతులకు నివాళులర్పించడంతోపాటు మౌనం పాటించారు.. అనంతరం మాట్లాడారు.ఇటీవల ఖూఫ్రాూ కింద కేంద్రం నిషేధించిన అవామీ యాక్షన్ కమిటీ పార్టీని కలిగి ఉన్న మిర్వైజ్, పహల్గామ్‌లో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. "ఈ మారణహోమం ఎలా జరిగింది వారి గుర్తింపులను నిర్ధారించుకున్న తర్వాత, వారి కుటుంబాల ముందు రెండు డజన్లకు పైగా ప్రజలు చంపబడ్డారు - ఇది దిగ్భ్రాంతికరమైనది.. నమ్మశక్యం కానిది. మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. దశాబ్దాలుగా ఈ బాధను అనుభవిస్తూ కొనసాగిస్తూనే ఉన్న ప్రజల కంటే బాధిత కుటుంబాలకు కలిగే బాధ, దుఃఖాన్ని ఎవరు బాగా అర్థం చేసుకోగలరు" అంటూ ఆయన పేర్కొన్నారు.జామియా మసీదు వేర్పాటువాదుల కేంద్రంగా కొనసాగుతుండటం, ఇప్పటికీ భద్రతా కారణాలను చూపుతూ అధికారులు కాశ్మీర్‌లోని గ్రాండ్ మసీదులో ప్రార్థనలను నిరాకరిస్తున్నారు.. ఈ సమయంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేకమైనదిగా నిలిచింది. ఈద్-ఉల్-ఫితర్ నాడు కూడా, అధికారులు జామియా మసీదులో ఈద్ ప్రార్థనలను అనుమతించలేదు.

ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఏమన్నారంటే..

వేర్పాటువాదుల కేంద్రంగా ఉన్న జామియా మసీదులో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. కాశ్మీరీలపై ద్వేషాన్ని వ్యాప్తి చేసే ఛానళ్లు ఇలాంటి వాటిని ప్రసారం చేయవని.. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు.

## ట్వీట్ పేల్చిన పిఠాపురం టీడీపీ వర్మ.. అంత మాట అనేశారేంటి, ఆ వీడియోకు కౌంటర్!



అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అయితే, టీడీపీ నేత వర్మకు అవమానం జరిగిందంటూ ఒక వీడియో వైరల్ అయింది. పోలీసులు ఆయన్ని అడ్డుకోవడం వివాదానికి దారితీసింది. వర్మ దీనిపై ట్విట్టర్ ద్వారా స్పందించారు. పవన్ కళ్యాణ్ మాత్రం నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఘటన వెనుక అసలు కారణాలేంటి?ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.. అయితే మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా పవన్‌తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అయితే వర్మకు అవమానం జరిగిందంటూ ఒక వీడియో వైరల్ అవుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళలకు కుట్టుమెషీన్లు, రైతులకు పనిముట్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే వర్మ ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాగా.. వర్మను పోలీసులు లోపలికి అనుమతించలేదంటూ వీడియో వైరల్ చేస్తున్నారు. పోలీసులు వీఐపీలకు అనుమతి లేదంటూ ఎస్వీఎస్ఎన్ వర్మను అడ్డుకున్నట్లు అందులో ఉంది. ఈ వైరల్ వీడియోలో పోలీసులకు, వర్మ మధ్య స్వల్పంగా వాగ్వాదం జరిగింది.ఈ వీడియో వైరల్ కావడంతో పాటుగా పోలీసులతో జరిగిన గొడవ ఎపిసోడ్‌పై వర్మ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో ఇంకా వైఎస్సార్‌సీపీనే అధికారంలోనే ఉందన్న భ్రమలో ఓ జిల్లా పోలీస్ అధికారి.. తెలుగుదేశం పార్టీ జెండా అంటే అంత చిన్న చూపా.. అయినా క్రమశిక్షణతో భరి స్తున్నాం' అంటూ వర్మ ట్వీట్ చేశారు. పోలీసుల తీరుపై వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతకముందు వర్మ పవన్ కళ్యాణ్‌తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారిద్దరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. అంబేద్కర్ భవన్‌లో కుట్టుమిషన్లు, వ్యవసాయ పరికరాల ప్రారంభ కార్యక్రమంలో ఒకే కత్తెరతో ఇద్దరూ కలిసి రిబ్బన్ కత్తిరించారు. పవన్ కళ్యాణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్మ, జనసేన, ఇతర కూటమి నాయకులు అంతా కలిసి పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ముందుకెళు తున్నామని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. "కూటమి ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని నిరూపిస్తున్నాం" అని ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని కూడా హామీలు నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. గత 9 నెలల్లో పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల పైగా విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించామని పవన్ కళ్యాణ్ తెలిపారు. పిఠాపురం 30 పడకల ఆసుపత్రిని రూ.34 కోట్లతో 100 పడకల ఆసుపత్రిగా మారుస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పారు. యు.కొత్తపల్లిలో రూ.2 కోట్లతో టీటీడీ కళ్యాణ మండపం నిర్మిస్తున్నామని తెలిపారు. గొల్లప్రోలులో 150 ఏళ్ల చరిత్ర ఉన్న సీతారామస్వామి దేవస్థానంలో మందిరం, రథశాలకు రూ.48 లక్షలు కేటాయించామని చెప్పారు. చేబ్రోలులో రూ.1.32 కోట్లతో సీతారామస్వామి ఆలయ ప్రాకార మండప పనులు చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం %జుజొ% వర్గాల మహిళల కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో 3,456 మందికి రూ.8.64 కోట్ల విలువైన కుట్టుమిషన్లు పంపిణీ చేశామని చెప్పారు. 2వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా ఇచ్చామని తెలిపారు. 50 శాతం రాయితీపై 103 రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు అందజేశామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలో రూ.18.02 కోట్ల విలువైన 31 కి.మీ. పొడవైన 276 సీసీ రోడ్లు వేశామని పవన్ కళ్యాణ్ అన్నారు. రూ.3 కోట్లతో 5 కి.మీ. బీటీ రోడ్లు వేశామని తెలిపారు. రూ.8.68 కోట్లతో 431 గోకులాలు ప్రారంభించామని చెప్పారు.

## ఏపీలో ఆ రెండు ప్రధాన రహదారులు హైవేలుగా.. ఈ రూట్‌లోనే, ఆ మూడు జిల్లాలకు మహర్దశ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని ఆర్‌అండ్‌బీ రహదారులను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. మొదటి దశలో కొన్ని రోడ్లను అభివృద్ధి చేయగా, రెండో దశలో మరికొన్ని రోడ్లను సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కోనసీమ జిల్లాలో రెండు రోడ్లను ప్రైవేట్ సంస్థ ద్వారా సర్వే చేయడానికి ఏర్పాట్లు చేశారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఆర్‌అండ్‌బీ రహదారులను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. మొదటి దశలో కొన్ని రహదారులను సర్వే చేసి పనులు ప్రారంభించగా.. ఇప్పుడు రెండో దశలో మరికొన్ని రోడ్లను సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటున్నారు. తాజాగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెండు రోడ్లను ఓ ప్రైవేట్ సంస్థ ద్వారా సర్వే చేయడానికి ఏర్పాట్లు చేశారు.తూర్పుగోదావరి జిల్లాలో మొదటి దశలో జొన్నాడ-కాకినాడ రోడ్డును దాదాపు 60 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ రహదారికి సంబంధించి ఒక ప్రైవేటు సంస్థ సర్వే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. రెండో దశలో కోనసీమ జిల్లాలో రాజవరం-పొదలాడ మధ్య దాదాపు 61.425 కిలోమీటర్లు), అమలాపురం-బొబ్బర్లంక 59.5 కిలోమీటర్లు రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. ఓ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు రాజవరం-పొదలాడ రహదారిలో పి గన్నవరం ప్రధాన రహదారి, అక్విడెక్టు పరిసరాల్లో సర్వే నిర్వహించారు.ఈ సర్వేను ఆర్‌అండ్‌బీ డీఈ కూడా పరిశీలించారు. కొన్ని విషయాలపై వారికి సూచనలు, సలహాలు కూడా చేశారు. ఈ సర్వేలో ముఖ్యంగా ట్రాఫిక్ అంశాలను పరిశీలిస్తారు. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది. ఆ తర్వాత ఈ రోడ్ల అభివృద్ధి బాధ్యతను అప్పగిస్తుంది.ఈ రోడ్లకు సంబంధించి పూర్తి స్థాయిలో సర్వే చేయడంతోపాటుగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుంది. ఈ ప్రధాన రోడ్లు అందుబాటులోకి వస్తే మూడు (తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ) జిల్లాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయంటున్నారు.ఏపీ ప్రభుత్వం పీపీపీ (ప్రభుత్వ ప్రైవేట్ ) భాగస్వామ్యంలో రోడ్లను అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి దశలో చేపట్టిన కొన్ని రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు రెండో దశకు సంబంధించి సర్వేలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. పీపీపీ విధానంలో మాత్రమే కాదు.. కేంద్రం సహకారంతో ఆయా జిల్లాల్లో నేషనల్ హైవేలతో పాటుగా, ఆర్వోబీలు, ఫ్లై ఓవర్లు, స్టేట్ హైవేల నిర్మాణా లను చేపట్టారు. మరికొన్ని రోడ్లకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నారు.

# ఏపీ సర్కార్ కు కేంద్రం గుడ్ న్యూస్.. భారీగా నిధుల విడుదల..!



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వానికి కేంద్రం ఇవాళ శుభవార్త చెప్పింది. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధుల్ని ఇవాళ విడుదల చేసింది. 2024-25 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించిన ఈ నిధుల బకాయిల్ని కేంద్రం ఆంధ్రప్రదేశ్ ఖజానాకు జమచేసింది. దీంతో అమరావతి రాజధాని పనుల తిరిగి ప్రారంభానికి ప్రధాని మోడీ రాక వేళ కేంద్రం నుంచి అందిన సాయం చర్చనీయాంశమవు తోంది.15వ ఆర్థిక సంఘం ఆంధ్రప్రదేశ్ కు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇవ్వాల్సిన రూ.1121.20 కోట్ల నిధుల్ని ఇవాళ కేంద్రం విడుదల చేసింది. రాష్ట్రంలోని జిల్లా, మండల పరిషత్తులకు, పంచాయతీలకు ఈ నిధులు కేటాయించారు. 2024-25 సంవత్సరానికి రెండో విడతగా కేంద్రం నుంచి ఈ నిధులు విడుదల చేశారు. ఈ నెలలో రాష్ట్రంలో 16వ ఆర్థిక సంఘం పర్యటించి వెళ్లింది. రాష్ట్రం నుంచి తీసుకున్న ప్రతిపాదనల ప్రకారం కేంద్రానికి సిఫార్సులు చేస్తోంది.15వ ఆర్థిక సంఘం ప్రణాళిక ప్రకారం ఈ నిధులలో 70 శాతం గ్రామ పంచాయతీలకు, 20 శాతం మండల పరిషత్‌లకు, మిగిలిన 10 శాతం జిల్లా పరిషత్‌లకు కేటాయించబడతాయి. జనాభా కొలమానాల ఆధారంగా ఆర్థిక శాఖ ఆమోదం పొందిన తర్వాత, పంచాయతీరాజ్ శాఖ నేరుగా గ్రామ పంచాయతీల సంబంధిత బ్యాంకు ఖాతాలలో నిధులను జమ చేస్తుంది. దీంతో ఆ మేరకు గ్రామ స్థానిక సంస్థలకు ఆర్థిక వెసులుబాటు లభించబోతోంది.రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక గతంలో పెండింగ్ లో పెట్టిన పలు బకాయిలను కేంద్రం విడుదల చేస్తోంది. అలాగే పెండింగ్ ప్రాజెక్టులకూ మోక్షం కల్పిస్తోంది. తద్వారా కూటమి ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మోడీ చూసుకుంటున్నారు. ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు సమర్పిస్తున్న ప్రతిపాదనల మేరకు ఈ నిధులు విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది.

# నడిరోడ్డుపై పడగవిప్పిన 16 అడుగుల గిరినాగు..



అమరావతి : రాత్రి తొమ్మిది గంటల సమయం. అంతా నిర్మానుష్యంగా ఉంది. చిమ్మ చీకటిలో వీధిధీపాలు వెలుగుతున్నాయి. విజయనగరం జిల్లా వేపాడ మండలం చామలాపల్లి నుంచి వెంకన్నపాలెం వైపు వెళ్లే రహదారిలో అరిగివాని చెరువు కల్లాల వద్ద గ్రామస్తులకు ఓ భయానక ఘటన ఎదురైంది. పనుల మీద బయటకు వెళ్లిన ఇద్దరు గ్రామస్తులు తిరిగి ఇంటికి వస్తున్నారు. అలా గ్రామంలోకి వస్తున్న వారికి కనిపించిన ఘటనతో ఒక్కసారిగా షాక్ అయ్యారు. వీధి దీపాల వెలుగులో రోడ్డుపైనే ఓ పదహారు అడుగుల గిరినాగు పడగవిప్పి రెచ్చిపోయి బుసలు కొడుతోంది.నలుపు, తెలుపు రంగుతో భయానకంగా ఉన్న ఆ పామును చూసి ఒక్కసారిగా నిర్ఘాంతపోయి ముందుకు వెళ్లలేక అక్కడే నిలబడి పోయారు. పగలంతా పనులు చేసుకుని త్వరగా ఇంటికి వెళ్దామనుకున్న గ్రామస్తులకు గిరినాగు వారికి బ్రేక్ ఇచ్చింది. అయితే వారికి గిరినాగును కొట్టే ధైర్యం లేదు. దీంతో చేసేది లేక కొంతసేపటి తర్వాత గిరినాగు వెళ్లిపోతుంది. మనం కూడా ఇంటికి వెళ్లొచ్చని అక్కడే వెయిట్ చేశారు. అయితే ఎంత సేపు ఉన్నా గిరినాగు మాత్రం రోడ్డు పై నుండి కదల్లేదు. ఇక చేసేది లేక కొంత ధైర్యం తెచ్చుకొని గిరినాగును అక్కడి నుండి పంపేందుకు కేకలు వేస్తూ అందుబాటులో ఉన్న వస్తువులను గిరినాగుపై విసురుతూ.. గిరినాగును పక్కనే ఉన్న పొదల్లోకి పంపే ప్రయత్నం చేశారు.కానీ గ్రామస్తుల వ్యవహారంతో గిరినాగు మరింత రెచ్చిపోయి బుసలు కొట్టడం ప్రారంభించింది. అప్పటికే సమయం రాత్రి 10:30 అయ్యింది. ఏం చేయాలో పాలుపోక మరికొందరు గ్రామస్తులకు ఫోన్ చేసి ఘటనా స్థలానికి పిలిచారు. అలా మరికొందరు అక్కడకు వచ్చారు. అయితే అలా వచ్చిన వారు కూడా గిరినాగును బంధించే సాహసం చేయలేకపోయారు. ఇక చేసేదిలేక ప్రక్క గ్రామంలో ఉన్న స్నేక్ క్యాచర్ కృష్ణ కు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న కృష్ణ గిరినాగు ఉన్న ప్రాంతానికి వచ్చి కొంతసేపు గిరినాగును మచ్చిక చేసుకొని తరువాత గోనె సంచిలో బంధించి సమీపంలో ఉన్న కొండ ప్రాంతంలో వదిలేశాడు. దీంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.

# ఏపీలో ఆ ప్రభుత్వ ఉద్యోగులందరికి ప్రమోషన్లు.. ఎన్నో ఏళ్ల కల నెరవేరింది, ఆదేశాలు జారీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో కీలక మార్పులు చేసింది. మండల, జిల్లా పరిషత్తుల్లోని 73 మంది పరిపాలనాధికారులకు ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు, రాష్ట్రంలోని పంచాయతీలకు రూ.1,121.20 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. అంతేకాకుండా, హైకోర్టులో వాదనలు వినిపించేందుకు సహాయ ప్రభుత్వ న్యాయవాదులను నియమించింది. హజ్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎన్నికను ఈ నెల 30న నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా మండల, జిల్లా పరిషత్తుల్లోని 32 మంది పరిపాలనాధికారులు (ఏవో), మరో 41 మంది డిప్యూటీ మండల పరిషత్ అధికారులకు కలిపి మొత్తం 73 మందికి ప్రమోషన్ దక్కింది. వీరందరిని ఎంపీడీవో (మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా)లుగా ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించింది. ఈ 73మందిని 23 జిల్లాలకు కేటాయిస్తూ.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వీఆర్ కృష్ణతేజ ఉత్తర్వులు జారీ చేశారు. 'జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) కార్యాలయాల్లోని ఆరుగురు సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలనాధికారులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ప్రభుత్వం ఇటీవల పెద్దఎత్తున సంస్కరణలు చేపడుతోంది. ఇందులో భాగంగానే పలువురికి ఎంపీడీవోలుగా ఉన్నతి కల్పించారు' అని తెలిపారు. మొత్తానికి పంచాయతీరాజ్‌శాఖ అధికారులకు ప్రమోషన్లు కల్పించింది ఏపీ ప్రభుత్వం.. వారంతా హర్షం వ్యక్తం చేశారు.మరోవైపు రాష్ట్రంలోని జిల్లా, మండల పరిషత్తులకు, పంచాయతీలకు రూ.1,121.20 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో పంచాయతీలకు 70%, మండల పరిషత్తులకు 20%, జిల్లా పరిషత్తులకు 10% కేటాయించింది. 2024-25 సంవత్సరానికి రెండో విడతగా టైడ్, బేసిక్ కింద కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందించింది. జనాభా ఆధారంగా గ్రామీణ స్థానిక సంస్థల బ్యాంకు ఖాతాలకు వీటిని పంచాయతీరాజ్‌శాఖ రెండు, మూడు రోజుల్లో జమ చేయనుంది.ఇదిలా ఉంటే.. రాష్ట్రప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు మరికొందరు సహాయ ప్రభుత్వ న్యాయవాదులు (ఏజీపీ) నియమితులయ్యారు. ఏజీపీలుగా నియమితులైన వారిలో కె.స్వరూపారాణి, వింజమూరి పెదవెంకయ్య, కొండపావులూరి ఝాన్సీలక్ష్మి, అంపోలు నర్సింగరావు, వాక రామకృష్ణ, పాల అశోక్‌రెడ్డి, కర్రి వరుణ్ శ్యాంకుమార్, కేఎన్ కృష్ణకుమార్ ఉన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎన్నికను ఈ నెల 30న చేపట్టాలని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎన్నిక నిర్వహించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ డిప్యూటీ కార్యదర్శిని ఎన్నికల అధికారిగా నియమించింది.

# ఏపీలో ఎండలపై వాతావరణశాఖ హెచ్చరిక.. ఈ జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



అమరావతి: ఏపీలో ఎండలు తీవ్రంగా ఉన్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. కడపలో 42.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మే మొదటి వారంలో దక్షిణ భారతదేశంలో వర్షాలు కురుస్తాయని, రాయలసీమలో రాబోయే ఐదు రోజుల్లో 40 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు.ఏపీలో ఎండలు, వేడిగాలుల తీవ్రత కొనసాగుతోంది.. ఉదయం 9 కాగానే ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇవాళ శ్రీకాకుళం జిల్లా బూర్జ, హిరమండలం, లక్ష్మీనరసుపేట, పాతపట్నం.. విజయనగరం జిల్లా సంతకవిటి.. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి, పాలకొండ మండలాల్లో తీవ్రవడగాలులు వీస్తాయన్నారు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్. 28 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం కడప జిల్లా వేంపల్లెలో 42.9 డిగ్రీలు, నంద్యాల జిల్లా గాజులపల్లె, తిరుపతి జిల్లా వెంకటగిరిలో42.5 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు, అలాగే 169 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు చెప్పారు.శుక్రవారం ఐదు మండలాల్లో తీవ్ర వడగాలులు, 14 మండలాల్లో వడగాలులు వీచాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో, ఉత్తర, దక్షిణ కోస్తా ప్రాంతాలు, రాయలసీమ, యానాంలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయి అంచనా వేస్తున్నారు. అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు. ఓవైపు వర్షాలు కురిస్తే, మరోవైపు ఎండలు కూడా ఉంటాయని వివరిం చారు.దక్షిణాది రాష్ట్రాల్లో మే మొదటి వారంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి మరియు ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. రాబోయే నెల రోజుల్లో ఎల్‌నినో ప్రభావం తగ్గుతుందని అంచనా. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు. మే నెల మొదటి వారంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు. రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేస్తున్నారు.

# బాలయ్యకు గుడ్‌న్యూస్ చెప్పిన చంద్రబాబు.. గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది, గట్టిగానే ప్లాన్ చేశారు




అమరావతి :హిందూపురం రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితో భారీగా నిధులు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రహదారుల విస్తరణ, తాగునీటి వ్యవస్థ ఏర్పాటు వంటి అభివృద్ధి పనుల కోసం రూ.92.50 కోట్లు విడుదల చేయనున్నారు. ప్రతి ఇంటికి నీటి సరఫరా కోసం రూ.136 కోట్ల ప్రతిపాదనకు ఆమోదం లభించింది. హంద్రీనీవా ప్రాజెక్టు కింద రూ.1,124 కోట్లు విడుదలయ్యాయి. పట్టణంలోని గుడ్డం కోనేరు అభివృద్ధికి అహుడా నిధుల నుంచి రూ.1.50 కోట్లు మంజూరు చేయాలని ఆదేశించారు.శ్రీసత్యసాయిజిల్లా హిందూపురం రూపురేఖలు మారనున్నాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో నియోజకవర్గానికి మహర్దశ రాబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హిందూపురం అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారు. రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి వ్యవస్థ ఏర్పాటు వంటి పనులకు నిధులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. బాలయ్య తరపున హిందూపురం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీనివాసరావు, పీఏ వీరయ్య ముఖ్యమంత్రిని కలిశారు. హిందూపురం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రధానంగా హిందూపురంలో రహదారుల విస్తరణ, ఇతర సదుపాయాల కోసం రూ.92.50 కోట్ల నిధులను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు వారం రోజుల్లో విడుదల కానున్నాయి. ప్రతి ఇంటికి నీటి సరఫరా కోసం రూ.136 కోట్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.. ఈ నిధులు కూడా త్వరలోనే విడుదల చేస్తారని చెబుతున్నారు. హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా హిందూపురం-మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేయడానికి రూ.1,124 కోట్లు విడుదల చేశారు.ఈ నిధుల విడుదల అంశంపై హిందూపురం టీడీపీ సమన్వయకర్త శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు. పట్టణంలోని గుడ్డం కోనేరు అభివృద్ధికి అహుడా నిధుల నుంచి రూ.1.50 కోట్లు మంజూరు చేయాలని ఆర్థికశాఖ అధికారుల్ని ఆదేశించారు చంద్రబాబుజ ఈ నిధుల విషయాన్ని టీడీపీ సమన్వయకర్త శ్రీనివాసరావు, పీఏ వీరయ్య తెలిపారు. పట్టణ అభివృద్ధికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉండటంతో హిందూపురం రూపురేఖలు మారిపోను న్నాయి.నందమూరి బాలయ్య హిందూపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓవైపు హిందూపురం బాధ్యతలు చూసుకుం టూనే మరోవైపు సినిమాలపై కూడా ఫోకస్ పెట్టారు. హిందూ పురానికి తరచూ వెళుతూ అక్కడి ప్రజల సమస్యల్ని తెలుసుకు ంటున్నారు. ఒకవేళ ఆయన అందుబాటులో లేకపోయినా ప్రజల సమస్యల్ని తెలుసుకుని పరిష్కరించే బాధ్యతను స్థానిక టీడీపీ నేతలకు అప్పగించారు. ఈ క్రమంలో హిందూపురం సమన్వయకర్త శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రిక్వెస్ట్ చేయడంతో నిధులకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# CBI Searches AAP Leader Durgesh Pathak's Residence Amid Foreign Funding Probe

The Central Bureau of Investigation (CBI) conducted a raid at the home of Durgesh Pathak, a former Aam Aadmi Party (AAP) MLA, on Thursday, a development that has sparked political controversy. A complaint has been filed against him in connection with the action, which is connected to alleged violations of the Foreign Contribution Regulation Act (FCRA).According to CBI sources, Pathak, who is currently the AAP's co-incharge for Gujarat, is accused of irregularities involving foreign donations. Although the specifics of the alleged infractions have not been made public, the action has already provoked political criticism.AAP MP Sanjay Singh responded to the raid on social media, condemning the action and charging the national government, led by the BJP, with abusing investigative agencies for political ends. On X (previously Twitter), Singh commented, "BJP's dirty game starts again." "The CBI has arrived at Gujarat's co-incharge @ipathak25's residence. The Modi administration has made every effort to dismantle the Aam Aadmi Party, but it has failed. Gujarat's BJP situation is precarious. CBI was dispatched to threaten @ipathak25 as soon as he was named co-incharge.Tension has increased as a result of the raid's timing, which came just after Pathak was appointed to a crucial party position in Gujarat. AAP leaders have described it as a politically motivated attempt to impede their operations in the state. The CBI has not yet released any formal announcements regarding the raid's results.

# No Power Can Separate Pakistan From Kashmir: Pak Army Chief General Asim Munir



Pakistan Army Chief General Asim Munir has once again raked up the Kashmir issue by claiming that no power in the world can separate the disputed territory from his country. Addressing a gathering, Munir boasted that people should not forget that they belong to a "superior ideology and culture" while defending the two-nation theory, which led to the partition of India and Pakistan in 1947.He said: "You should definitely tell Pakistan's story to your children. Our forefathers thought that we are different from the Hindus in every aspect of life. Our religions, our customs, traditions, thoughts and ambitions are different. That was the foundation of the two-nation theory that was laid."The Pakistan Army Chief claimed that India and Pakistan are two nations. He added: "We are not one nation. That is why our forefathers struggled to create this country. Our forefathers and we have sacrificed a lot for the creation of this country. We know how to defend it. My dear brothers, sisters, daughters and sons, please don't forget this story of Pakistan. Don't forget to narrate this story to your next generation so that their bond with Pakistan never weakens."Talking about the impact of terrorism in Pakistan, he said, "Do you think terrorists can take away the destiny of the country? The 1.3 million-strong Indian Army, with all its wherewithal, if they cannot intimidate us, do you think these terrorists can subdue the armed forces of Pakistan?"He also sent a warning to the terror elements in Balochistan, where a train hijacked passenger train travelling from Quetta to Peshawar last month, the Pakistan Army will defeat all such forces soon.Munir added: "Balochistan is Pakistan's pride, you will just take it away so easily? You won't be able to take it in 10 generations. Inshallah, we will defeat these terrorists very soon. Pakistan will not fall." Speaking about Kashmir, General Munir said, "Our stance is absolutely clear, it was our jugular vein, it will be our jugular vein, we will not forget it. We will not leave our Kashmiri brothers in their heroic struggle."However, India is yet to respond to the Kashmir row. Time and again, New Delhi has said that Kashmir is an integral part of India.The relations between the two countries has nosdived since the BJP government abrogated the Article 370 in 2019.

# Mamata Slams Modi For Double Standards On Muslim Hospitality, Urges INDIA Bloc Unity



Regarding the Waqf Amendment Act, West Bengal Chief Minister Mamata Banerjee sharply criticized Prime Minister Narendra Modi and the Bharatiya Janata Party (BJP). She said that the ruling party was "against Muslims" while Muslim-majority countries were welcoming her.Speaking to a group of Muslim clerics, Banerjee drew attention to what she saw as a contradiction in the BJP's position. In reference to the Prime Minister's trips to West Asian nations, she said, "You are against Muslims in India, but when you go to Saudi Arabia or Dubai, whose hospitality do you take?" According to Banerjee, the BJP's foreign policy was inconsistent with its domestic rhetoric.Banerjee called on the opposition INDIA group to "stay united and fight together" in their resistance to the Waqf Amendment Act. She emphasized that the issue would affect others in the future and was not limited to the Muslim community. It's against you today. It might be against someone else tomorrow. She cautioned, "Now they want to bring the Uniform Civil Code (UCC)."Banerjee's remarks followed recent violence in West Bengal's Murshidabad during a Muslim community demonstration against the Waqf Amendment Act. On April 11, the demonstrations descended into violence, killing a father and son and injuring numerous others. One more person was killed as police opened fire to bring the situation under control.A Special Investigation Team (SIT) has been established by the West Bengal Police in response to the violence to look into the happenings. Senior officers from a variety of units, including as the Counter Insurgency Force (CIF) and the Criminal Investigation Department (CID), will be part of the SIT in order to look into what caused the disturbance and make sure the victims receive justice.

# Are Indian Students Going To US At Fault? What's The Media Narrative?



For a long time now, the international studies culture has been aggravating in the Indian community. This is getting bigger and better by the day but things are looking shady now as Trump has started to tighten the regulations on student life culture.Many Indian students go to America to study and build a better future. But some make mistakes like drunk driving, fighting with roommates, loud parties, using drugs, or breaking traffic rules are bound to happen. In the U.S., these actions can lead to visa cancellation and even deportation in the current day market.A few students did these things and lost their visas and this has become a topic of conversation. But instead of understanding the real reasons, some Indian media and social media are blaming the U.S. government, creating panic among parents which is not right.Every country has rules. If we break them, we must face the consequences for the same. Just like Sundar Pichai and Satya Nadella followed the law and made India proud, today's students must also act responsibly. Only then will their journey to the U.S. have real meaning.Media should spread awareness, not fear, it must be primarily understood. They should explain what really happened, not show only shocking headlines just for the sake of views. Students must remember their goals - to study and succeed.If they follow the rules and behave responsibly, they will earn respect and keep their visa. Let's not blame others for our mistakes. Let's act wisely and make our families and country proud. This must be the main narrative that must be carried by the media.

# AI Penetration: India In Surprisingly Good Position!




The larger section of the Indian population is still in the rural pockets of the country and is away from the digital revolution that is happening. The rate of change towards digital revolution is picking up the momentum, it is a fact that the rural population is still at large.In this context, the latest report published by the prestigious Stanford University regarding the penetration of artificial intelligence, India stands in a surprisingly good position.According to the indexing that was done by the Stanford University, the penetration reading of artificial intelligence in the United States is at 2.6, while India is narrowly behind with 2.5 points.India has emerged as a global leader in AI skill development, yet it faces significant challenges in retaining its talent and meeting the growing demandAccording to the Stanford AI Index 2024, India leads the world in AI skill penetration, with its workforce being 2.8 times more skilled in AI-related competencies than the global average. Notably, India also tops the charts in AI skillAccording to the Stanford AI Index 2024, India leads globally in AI skill penetration, with its workforce being 2.8 times more skilled in AI-related competencies than the global average. The country also ranks highest in AI skill penetration among women, ahead of nations like the U.S. and Israel.The report highlights a gap between the country's AI capabilities and its capacity to harness them effectively for national growth. To bridge this gap, India needs to invest in local opportunities, research facilities, and industry collaboration to encourage homegrown talent to stay and contribute to the country's rapidly evolving AI ecosystem.

# Can the elephant and dragon tango?

It has been a love-hate relationship all along. From the days of 'Hindi Chini bhai bhai' to skirmishes at Doklam, India and China the two giants of the Asian subcontinent have had a strained relations. Ironically as the two countries may be at loggerheads in their bilateral relations their trade relations have flourished all along.India and China, two of the world's oldest civilisations and most populous nations, mark 75 years of diplomatic ties in 2025. The journey has been fraught with both cooperation and conflict — ranging from the 1962 war and border disputes to robust economic engagement and shared global interests. Despite tensions, the two Asian giants have consistently found ways to engage, recognising that their bilateral relationship holds immense geopolitical and economic significance.As Chinese President Xi Jinping articulated in his message to Indian President Droupadi Murmu, the relationship should evolve into a "Dragon-Elephant tango." This metaphor underscores the potential for harmony despite fundamental differences in political and economic models. Their ability to find synergy will be crucial in the wake of a rapidly evolving global landscape — one increasingly shaped by protectionist tendencies from the United States under Donald Trump's administration.Donald Trump's return to the White House has heightened tariffs, and a reconfiguration of global alliances. Both India and China have faced the brunt of Trump's aggressive economic policies before —China through the US-China trade war and India through tariff hikes and restrictions on visa programs.Trump's presidency is forcing both nations to rethink their economic strategies. While, India has strategically aligned itself with the US on issues like the Indo-Pacific and Defence cooperation, it also values its autonomy in global affairs.Similarly, China sees India as a critical regional player whose participation in initiatives like BRICS and the Shanghai Cooperation Organisation (SCO) bolsters Beijing's vision of a multipolar world. In this context, India and China have the potential to deepen their engagement in areas where their interests converge, rather than allowing past disputes to dictate the future of their relationship.With Washington adopting more stringent trade policies, India and China can enhance bilateral trade by reducing dependence on Western markets. India's burgeoning digital economy, manufacturing sector and push for self-reliance (Atmanirbhar Bharat) could align with China's expertise in technology, infrastructure and supply chain management.Strategic agreements in sectors like renewable energy, pharmaceuticals and artificial intelligence could be mutually beneficial. The 2020 Galwan Valley clash remains a sore point, but recent efforts at de-escalation highlight a growing realisation that prolonged border tensions serve neither country.If both nations can establish more structured dialogues and confidence-building measures, it would prevent military conflicts from derailing broader diplomatic progress. India and China share a common interest in reforming global institutions like the United Nations, IMF and WTO to reflect the realities of the 21st century. As two major voices from the Global South, they can jointly push for a rebalanced global order that is less dominated by Western hegemony. The next phase of India-China ties will require a pragmatic approach that prioritises long-term gains over short-term rivalries.

# Siliguri corridor: India's fragile lifeline

The Siliguri corridor is not just a passage but a strategic artery vital to India's national integrity. As power dynamics evolve in the region, India must remain vigilant, continuously adapting its policies to secure this fragile yet indispensable lifeline A nation's lifeline can sometimes be as slender as a thread, for India, the Siliguri corridor is that vital strand connecting the heart to its northeastern limbs. The Siliguri corridor, often dubbed the "Chicken's Neck," is a narrow stretch of land in West Bengal that serves as the sole terrestrial link between India's northeastern States and the rest of the country. Flanked by Nepal to the west, Bhutan to the north, and Bangladesh to the south, this corridor's strategic importance cannot be overstated.The corridor is only about 22 kilometres wide at its narrowest point and approximately 200 kilometres long, making it one of the most sensitive chokepoints in the world. Its vulnerability has become a focal point in the complex geopolitical dynamics of South Asia, especially in light of recent developments involving Bangladesh and China. Bangladesh's deepening ties with China have raised eyebrows in New Delhi.The burgeoning relationship between Dhaka and Beijing encompasses extensive infrastructure projects, military cooperation and significant investments under China's Belt and Road Initiative (BRI). This growing camaraderie has led to concerns about China's expanding influence in India's immediate neighbourhood and the potential implications for the security of the Siliguri corridor.Adding to India's concerns is the recent statement by Nobel laureate Muhammad Yunus in China: "We are the only guardian of the ocean for all this region. So, this opens up a huge possibility. So this could be an extension of the Chinese economy. Build things, produce things, market things, bring things to China, bring it out to the whole rest of the world." Such remarks align with China's strategic vision and highlight the potential shift in Bangladesh's foreign policy, which could challenge India's dominance in the Bay of Bengal and its connectivity



to the northeast.The corridor's significance is multifaceted. Economically, it is the main artery for trade and transit between mainland India and its northeastern States. Militarily, it is crucial for the movement of Defence forces to and from the northeastern frontier, particularly in the context of India's border tensions with China.The 2017 Doklam standoff, where Indian and Chinese troops faced off near the trijunction of India, Bhutan, and China, underscored the corridor's strategic sensitivity.Any disruption here could effectively sever India's access to its northeastern territories, posing a severe threat to national integrity. If the Siliguri corridor is "cut" or blocked, India's entire North East — comprising seven States — would be physically isolated from the rest of the country. This scenario could lead to economic paralysis, logistical nightmares, and security risks, making it a nightmare for India's defence establishment.Given the presence of active insurgent groups and China's influence in the region, the possibility of a blockade in times of conflict poses a major national security challenge.China's strategic manoeuvres in the region are not limited to its relationship with Bangladesh. The "Five Fingers" strategy, attributed to Mao Zedong, envisions Tibet as China's palm with Bhutan, Nepal, Arunachal Pradesh, Sikkim, and Ladakh as its five fingers, all purportedly awaiting "liberation."This doctrine reflects Beijing's broader ambitions in South Asia and highlights the geopolitical chessboard on which the Siliguri corridor sits. Moreover, China's economic engagements often lead to debt dependencies, a phenomenon termed the "debt trap." Countries ensnared in this trap may find themselves compelled to align with Beijing's strategic interests, sometimes at the expense of their sovereignty.Sri Lanka's handover of the Hambantota Port to China on a 99-year lease after struggling to repay Chinese loans is a cautionary tale that resonates in the region.India fears a similar scenario could unfold in Bangladesh, potentially compromising the security dynamics of the Siliguri corridor. The 'Thucydides Trap', a concept describing the tendency towards conflict when a rising power challenges an established one, is increasingly relevant in the Indo-China context.As China asserts itself more aggressively in South Asia, the strategic importance of the Siliguri corridor becomes even more pronounced. Ensuring its security is paramount for India to maintain regional stability and counterbalance China's expanding influence. India has undertaken several measures to bolster the corridor's security and infrastructure. Enhancements in road and rail connectivity aim to facilitate rapid military and civilian movement. The Government is actively developing alternative connectivity routes, such as the Bogibeel Bridge in Assam, the Kaladan Multi-Modal Transit Transport Project through Myanmar, and the Agartala-Akhaura rail link with Bangladesh, to reduce dependency on the Siliguri corridor.Additionally, military fortification in the region has been intensified. The presence of the Indian Army's 33 Corps, the deployment of additional Border Security Force (BSF) and Indo-Tibetan Border Police (ITBP) personnel and infrastructure upgrades along the Bhutanese and Nepalese frontiers aim to safeguard the corridor from potential incursions or blockades. However, the challenges remain formidable, requiring constant vigilance and proactive strategies.The need for a robust Defence strategy, diplomatic engagement with neighbouring countries, and infrastructure diversification is more urgent than ever. The Siliguri corridor is not merely a geographical passage but a linchpin in India's national security and regional strategy. As geopolitical currents shift, safeguarding this slender lifeline is imperative to ensure the unity and integrity of the nation.The Siliguri corridor remains a critical lifeline for India, linking its northeastern States to the rest of the country amid growing geopolitical tensions. As Bangladesh strengthens its ties with China, India's strategic concerns over the corridor's security have intensified. China's expanding influence in South Asia, coupled with historical territorial ambitions, underscores the corridor's vulnerability.Any disruption to this narrow stretch of land could have severe economic, logistical, and security consequences, potentially isolating India's northeastern States. India has taken proactive measures, strengthening infrastructure, fortifying military presence, and diversifying connectivity routes to mitigate risks. However, ensuring the corridor's security requires a multidimensional approach — combining military preparedness, strategic diplomacy and regional partnerships.By reinforcing alliances with Bangladesh, Bhutan, and Nepal, India can counterbalance China's growing footprint and safeguard its interests.The Siliguri corridor is not just a passage but a strategic artery vital to India's national integrity.As power dynamics evolve in the region, India must remain vigilant, continuously adapting its policies to secure this fragile yet indispensable lifeline.










# భారత్ పిచ్చికూతలు కూస్తోంది.. పాక్ క్రికెటర్ అక్కసు



పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మంది అమాయక భారతీయుల చితికి నిప్పులు చల్లారలేదు. ఇంతలో సింధు జల ఒప్పందాన్ని ఉల్లంఘించడం సహా భారత్ తీసుకున్న 5 పెద్ద నిర్ణయాలు పాకిస్థాన్ అంతటా తీవ్ర దుమారం రేపాయి. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది బాధపడడం లేదు కానీ ఈ ఉగ్రవాద దాడికి రుజువు కావాలని తనలోని అక్కసును వెళ్లగక్కాడు. ఎలాంటి ఆధారాలు లేకుండానే భారత్ పాకిస్థాన్‌ను నిందిస్తోందని అఫ్రిది ఆరోపించాడు. పాకిస్థాన్‌పై చేసిన ఆరోపణలకు భారత్ ఆధారాలు అందించాలని అఫ్రిది డిమాండ్ చేశాడు.భారత్ ఈ వైఖరి దురదృష్టకరమని అన్నాడు. రెండు దేశాల మధ్య చర్చలను ప్రోత్సహించడం గురించి మాట్లాడాడు. చర్చల ద్వారా మాత్రమే పాకిస్థాన్, భారత్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించగలమని అఫ్రిది విశ్వసిస్తున్నాడు. ఈ ఘటన తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. పాకిస్థాన్‌తో భారత్ అనేక సంబంధాలను తెంచుకుంది. కాశ్మీర్‌లో జరిగిన ప్రాణనష్టంపై అఫ్రిది వింతగా విచారం వ్యక్తం చేశాడు. రెండు దేశాలు మాట్లాడుకోవాలని అఫ్రిది అన్నాడు. అఫ్రిది ప్రకారం.. మన సమస్యలకు చర్చలే ఏకైక పరిష్కారమని.. పోరాటం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదన్నాడు.పహల్గామ్‌లో జరిగిన దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పాకిస్థాన్‌తో జలాల పంపక ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. భారత్ కూడా పాకిస్థాన్‌తో సరిహద్దును మూసివేసింది. దీంతో పాటు పాకిస్థాన్ దౌత్యవేత్తల వీసాలను కూడా భారత్ రద్దు చేసింది. పాకిస్థాన్ కూడా భారతీయుల వీసాలను రద్దు చేసింది. అదే సమయంలో సింధు నది నీటిని భారత్ ఆపేస్తే దానిని యుద్ధచర్యగా పరిగణిస్తామని పాక్ హెచ్చరిక జారీ చేసింది.ఐక్యరాజ్యసమితి నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన తన హామీని భారత్ ఇంకా నెరవేర్చలేదు. ఆధారాలు లేకుండా భారత్ పాకిస్థాన్‌పై ఆరోపణలు చేయకూడదని అఫ్రిది అన్నాడు. ఇరుదేశాల మధ్య చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన చెప్పుకొచ్చాడు.

# ఒక్క పొరపాటు చేసినా కష్టమే..!

ఐపీఎల్ 2025లో ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలనే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. ఏప్రిల్ 25న చెన్నై సూపర్ కింగ్స్(%జూఖ%)పై విజయం సన్‌రైజర్స్ జట్టుకు కొంత మద్దతునిచ్చింది. ముంబై ఇండియన్స్ చేతిలో వరుస పరాజయాల తర్వాత చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సీఎస్కేను ఓడించడం ద్వారా సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుతమైన పునరాగమనం చేసింది. ఇప్పుడు ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఎస్ఆర్‌హెచ్ తమ మిగిలిన మ్యాచ్‌లలో బాగా రాణించాల్సి ఉంటుంది. అన్ని మ్యాచ్‌ల్లో గెలిస్తే హైదరాబాద్‌కు 16 పాయింట్లు లభిస్తాయి. మ్యాచ్‌లో జరిగిన పొరపాటు గురించి ఆందోళన చెందుతూ హైదరాబాద్ జట్టు యాజమాన్యం, ఆటగాళ్లు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం కష్టమనిపించింది. కానీ సీఎస్కేను ఓడించడం ద్వారా పాయింట్ల పట్టికలో టాప్-4 ఆశలను సజీవంగా ఉంచుకున్నారు. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్స్‌కు చేరుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం కొంచెం కష్టమే. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మిగిలిన 5 మ్యాచ్‌లను ఎలాగైనా గెలవాలి. వారు 16 పాయింట్లను చేరుకోవడానికి ప్రయత్నించాలి. టాప్-4లో చోటు దక్కించుకోవడానికి సాధారణంగా 16 పాయింట్లు సరిపోతాయి. దీని అర్థం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇతర జట్ల ఫలితాలపై ఎక్కువగా ఆధారపడవలసిన అవసరం లేదు.సన్‌రైజర్స్ హైదరాబాద్ 4 మ్యాచ్‌లు గెలవడం ద్వారా 14 పాయింట్లను చేరుకోగలదు. ఇలా జరిగితే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇతర జట్ల ఓటమి కోసం ఎదురుచూడాల్సి ఉంటుంది. ముఖ్యంగా టాప్-4 చుట్టూ ఉన్న జట్లు ఓడిపోవాలని కోరుకోవాల్సి ఉంటుంది. కానీ ఇలా జరగడం కొంచెం కష్టమే. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పుడు అయితే ఇంకా రేసులో ఉంది. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఆడిన రీతిలో అద్భుతంగా రాణించగలిగితే ఏదైనా సాధ్యమే.మిగిలిన 5 5 మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓడితే ఆ జట్టు ప్లేఆఫ్ ప్రయాణం ముగుస్తుంది. 12 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం అసాధ్యం. ఎస్ఆర్‌హెచ్ తదుపరి 5 మ్యాచ్‌లు దాని కంటే పైన ఉన్న జట్లతో జరుగుతాయి. ఇది టేబుల్ టాపర్ గుజరాత్ టైటాన్స్ తో జరిగే మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్ జట్లతో వారి హోమ్ గ్రౌండ్‌లో ఆడుతుంది. ఆ తర్వాత ఆ జట్టు తమ చివరి రెండు మ్యాచ్‌ల కోసం బెంగళూరు, లక్నోకు వెళ్లనుంది.

# చైతూ కొత్త చిత్రం.. ఆ రూట్లో అడ్వెంచర్!



టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య రీసెంట్ గా తండేల్ మూవీతో మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఆ సినిమాతో రూ.100 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టారు యువసామ్రాట్. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొందరు మత్స్యకారుల నిజ జీవిత కథ ఆధారంగా తీసిన మూవీతో అందరినీ మెప్పించారు.ఇప్పుడు నాగ చైతన్య విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఆ సినిమాలో యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరీ హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ నిర్మిస్తున్న ఆ మూవీలో లాపాటా లేడీస్ ఫేమ్ స్పర్ష్ శ్రీవాస్తవ విలన్ గా నటిస్తున్నారని సమాచారం.అయితే కొన్ని నెలల క్రితం చైతూ- కార్తీక్ మూవీ షూటింగ్ ప్రారంభమవ్వగా.. ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. రీసెంట్ గా హైదరాబాద్ లో కొత్త షెడ్యూల్ మొదలైందని సమాచారం. ఓ ప్రముఖ స్టూడియోలో సెట్ వేసి చిత్రీకరణ జరుపుతున్నారని తెలుస్తోంది. సినిమాకు సంబంధించిన కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నారని వినికిడి.ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ పై నాగచైతన్య చేసిన కామెంట్స్ ఫుల్ వైరల్ గా మారాయి. తన కెరీర్ లో ఇదే బిగ్గెస్ట్ మూవీ అని చెప్పారు చైతూ. ఆ సినిమాలో నటిస్తున్నందుకు చాలా ఉత్సాహంగా ఉన్నానని తెలిపారు. మైథాలిజికల్ థ్రిల్లర్ గా రానున్న ఆ మూవీ.. భారీ వీఎఫ్ ఎక్స్ వర్క్ తో కూడిన హంట్ అడ్వెంచర్ జోన్ కిందకు వస్తుందని వెల్లడించారు.దీంతో ఆయన కామెంట్స్ తెగ చక్కర్లు కొడుతుండడంతో నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. చైతన్యకు మరో హిట్ పక్కా అని అనిపిస్తుందని చెబుతున్నారు. విరూపాక్షతో మ్యాజిక్ చేసిన కార్తీక్ దండు ఈ సారి ఎలా అలరిస్తారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఓవరాల్ గా మూవీ కోసం ఎంతో వెయిట్ చేస్తున్నామని చెబుతున్నారు.ఇక సినిమాకు వృష కర్మ అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు కొద్ది రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. మేకర్స్ ఇంకా ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వకపోయినప్పటికీ.. టైటిల్ ఖరారు అయినట్లేనని తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన ఇస్తారని వినికిడి. మరి నాగచైతన్య, కార్తీక్ దండు మూవీ ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో.. ఏ టైటిల్ ప్రకటిస్తారో వేచి చూడాలి.

# విశ్వరూపం-3కి విశ్వనటుడు సన్నాహాలా?

పహాల్గాం లో ఉగ్రమూకలు సృష్టించిన నరమేధానికి భారత్ ప్రతి చర్యలకు రెడీ అవుతోంది. పాకిస్తాన్ ఉగ్రమూకలపై ముప్పేట దాడికి సర్వం సిద్ధం చేస్తోంది. ఉగ్రమూకల చావు ప్రపంచ చరిత్రల్లో నిలిచి పోయేలా ఉంటుందని మోదీ, షా హెచ్చరించారు. ఈ హెచ్చరికలతో పాకిస్తాన్ గుండెల్లో రైళ్లు పరిగె డుతున్నా? మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తుంది. సరిగ్గా ఇదే సమయంలో విశ్వరూపం 3 కాన్సెప్ట్ తెరపైకి రావడం సంచలనంగా మారింది.ఉగ్రవాదాన్ని బేస్ చేసుకుని విశ్వనటుడు కమల్ హాసన్ విశ్వరూపం చిత్రాన్ని రెండు భాగాలు గా తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాద సంస్థలు ఎలా పని చేస్తాయి? ఉగ్రవాదులు ఎలా తయార వుతారు? రక్తంలో కలిసిన మతం ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నది కళ్లకు కట్టారు. విశ్వరూపం మొదటి భాగం మంచి విజయం సాధించింది. దీంతో %-%విశ్వరూపం 2%-%కి చాలా సమయం తీసుకుని తెరకెక్కించిన మొదటి భాగంలా రెండవ భాగం సక్సెస్ అవ్వలేదు.అక్కడితో విశ్వరూపంకి కమల్ హాసన్ ఫుల్ స్టాప్ పెట్టారు. రెండవ భాగం హిట్ అయితే? కొనసాగింపు గా మూడవ భాగం కూడా తెరకెక్కించే అవకాశాలుంటాయని రిలీజ్ కు ముందు ప్రచారంలోకి వచ్చింది. ఈ ప్రాజెక్ట్ ను కమల్ ఓ డ్రీమ్ ప్రాజెక్ట్ గా భావించి భారీ బడ్జెట్ తో చేసారు. ఉగ్రవాదం గురించి ప్రపంచానికి తెలియాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని అప్పట్లో కమల్ మీడియా సమావేశాల్లో వ్యాఖ్యానించారు.అయితే తాజాగా %-%విశ్వరూపం 3- తెరకెక్కించే పునరాలోచనలో కమల్ ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. భారీ కాన్వాస్ పై ఈ చిత్రాన్ని స్వీయా దర్శకత్వంలో నిర్మించాలని ఆలోచన చేస్తున్నారుట. దీనికి సంబంధించి ఎలాంటి స్క్రిప్ట్ సిద్దమవ్వలేదని...రెండవ భాగం ముగింపు నుంచే మూడవ భాగం కథ మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు కోలీవుడ్ లో ప్రచారం జరుగుతోంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. పహాల్గామ్ ఘటన తర్వాత విశ్వరూపం 3 తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది.



# 1950లోకి వెళుతున్న సముద్రఖని




దుల్కర్ సల్మాన్, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్న పీరియాడిక్ థ్రిల్లర్ 'కాంతా' పట్ల ఆసక్తి రోజురోజుకు పెరుగుతోంది. స్పిరిట్ మీడియా, వే ఫేర్ ఫిలిమ్స్ బ్యానర్లపై, రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ నిర్మాతలుగా ఈ సినిమా రూపొందుతోంది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇప్పటికే దుల్కర్ లుక్, కథ నేపథ్యంతో సినిమాపై బజ్ పెరిగింది.ఇప్పుడు ప్రముఖ నటుడు సముద్రఖని పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. బ్లాక్ అండ్ వైట్ థీమ్‌తో విడుదలైన ఈ పోస్టర్‌లో సముద్రఖని సీరియస్ లుక్‌తో ఆకట్టుకున్నారు. కళ్లజోడు, ఫార్మల్ షర్ట్, టక్ చేసిన స్టైల్ చూస్తే 1950ల కాలం బ్యాక్‌డ్రాప్‌గా ఉండే ఈ సినిమా కథలో ఆయన పాత్ర పవర్ఫుల్ గా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ సినిమా కథ 1950ల మద్రాసు నేపథ్యంలో సాగనుంది. అప్పట్లో సంప్రదాయాలు, ఆధునికత తారసపడిన కాలానికి సంబంధించిన విభిన్న భావోద్వేగాలను ఈ కథలో చూపించబోతున్నారు. కథలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉండగా, సముద్రఖని పాత్ర మాత్రం ఓ కీలక మలుపుగా ఉండబోతుందనే టాక్ ఉంది.కాంతా చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆ కాలంకు తగ్గట్టుగా విజువల్స్, ఆర్ట్ డిజైన్‌ను భారీగా రూపొందిస్తున్నారని సమాచారం. దుల్కర్ కెరీర్‌లో కొత్త అధ్యాయంగా నిలవబోతున్న ఈ సినిమా అన్ని భాషల్లోనూ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతోంది.ఈ సినిమాను టెక్నికల్ గా అత్యున్నత స్థాయిలో రూపొందించారు. ఫేమస్ డీవోపీ దాని సాంచెజ్ లోపెజ్ విజువల్స్ అందిస్తుండగా, జాను చాంతర్ సంగీతం అందిస్తున్నారు. థా.రామలింగం ఆర్ట్ డైరెక్షన్ కూడా కథకు తగినంత బలాన్నిస్తుంది. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పోట్లూరి, జామ్ వర్గీస్ నిర్మాతలుగా ఉన్నారు. ఈ మూవీ రిలీజ్ డేట్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. 1950ల కాలాన్ని హైలెట్ చేదెలా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM